క్లుప్తంగా

పీహెచ్‌సీ తనిఖీ

యద్దనపూడి: వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎం హెచ్‌ఓ ఎస్. విజయమ్మ సిబ్బందికి సూచించారు. శుక్రవారం యద్దనపూడిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారులు శ్రీహర్ష, నిహారిక, సీహెచ్‌ఓ టీవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

బాణసంచా కాల్చే విషయంలో ఘర్షణ

బల్లికురవ: దీపావళి మందులు కాల్చిన అనంతరం వ్యర్థాలు తమ ఇంటి ముందుకు వచ్చిన విషయంలో ఘర్షణ జరిగింది. ఈ ఘటన గురువారం రాత్రి బల్లికురవ మండలంలోని ఉప్పుమాగులూరు ఎస్సీ కాలనీలో జరిగింది. మందులు కాల్చిన తదుపరి ఒంటరి మేరిబాబు, ఒంటరి యోహాన్ కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో వీరితో పాటు అడ్డు వచ్చిన మరో 5గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.

లారీ ఢీ.. రిక్షా కార్మికుడికి గాయాలు

అద్దంకి రూరల్: రిక్షా తొక్కుకుంటు వెళుతున్న కార్మికుడిని లారీ ఢీకొన్న ఘటన శుక్రవారం అద్దంకి పట్టణంలో చోటుచేసుకుంది. అద్దంకికి చెందిన రాచగిరి హరిబాబు రిక్షా నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ఈ క్రమంలో అంబేద్కర్ విగ్రహం వైపు వెళుతుండగా ఒంగోలు వైపు వెళుతున్నలారీ వెనుకగా వచ్చి ఢీకొట్టింది. కార్మికుడు హరిబాబును అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు..అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

సోషల్ సర్వీస్ గ్రూప్ ఆధ్వర్యంలో అన్నదానం

చీరాల రూరల్: దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సోషల్ సర్వీస్ గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం జాండ్రపేటలోని మహాలక్ష్మి అమ్మవారి చెట్టువద్ద 350 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇమ్మడిశెట్టి గోపాలకృష్ణమూర్తి ప్రసాదరావు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మార్టిన్ లూథర్ మతోద్ధారణ పండుగ

చీరాల రూరల్ : స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చిలో గురువారం రాత్రి మార్టిన్ లూథర్ మతోద్ధారణ పండుగ (సంస్కరణ దినం) నిర్వహించారు. మార్టిన్ లూథర్ రోమన్ నుంచి భారత దేశానికి వచ్చి ముఖ్యంగా గుంటూరు ప్రాంతలో స్థిరపడి లూథరన్ సంఘాలను స్థాపించారని తెలిపారు.

మండల సమాఖ్య రికార్డుల పరిశీలన

చీరాల: మండల సమాఖ్యకు సంబంధించిన రికార్డులను సెర్ప్ ఐబీ డైరెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. వీఓఏలకు మొబైల్ బుక్ కీపింగ్ మీద సమస్యలు పరిశీలించారు. అలానే బ్యాంకు లింకేజి మీద అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. సకాలంలో రుణాలు చెల్లించాలని చెప్పారు.



ఉప్పమాగులూరులో మల్చింగ్ విధానంలో సాగు చేసిన బొప్పాయి



పాతమాగులూరులో మల్చింగ్ విధానంలో..



గొర్రెపాడులో బొప్పాయి

ఆశల బొప్పాయి

- బల్లికురవ, సంతమాగులూరు, మార్టూరు, అద్దంకి మండలాల్లో ఈ ఏడాది 860 ఎకరాల్లో సాగు
- తైవాన్ రెడ్ లేడీ 786 రకానికి డిమాండ్
- ఉద్యానశాఖ ప్రోత్సాహం, రాయితీలతో మల్చింగ్ పద్ధతి
- తోటల వద్దే వ్యాపారులు కొనుగోళ్లు

బల్లికురవ: పోషకాలు అధికంగా ఉండే బొప్పాయికి రోజురోజుకూ గిరాకీ పెరుగుతుండటంతో మండలంలో సాగు విస్తీర్ణం కూడా పెరుగుతోంది. సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు, మెళకువలు పాటిస్తూ రాయితీ పొందుతున్నారు. తక్కువ పెట్టుబడితో రెండు సంవత్సరాల పాటు ఆదాయం పొందుతున్నారు. వ్యాపారులే తోటల వద్దకు వచ్చి టన్నుల వంతున కొనుగోళ్లు చేసి రెండు తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, కర్ణాటకకు ఎగుమతి చేస్తున్నారు.

నాలుగు మండలాల్లో..

బల్లికురవ మండలంలోని ఉప్పుమాగులూరు, కూకట్లపల్లి, గొర్రెపాడు, వెలమవారిపాలెం, కొప్పరపాలెం, ముక్తేశ్వరం, వేమవరం, ఎస్ఎల్ గుడిపాడు, బల్లికురవ, సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు, కుందుర్రు, కొప్పరం, మక్కెనవారిపాలెం, మార్టూరు మండలంలోని జంగమహేశ్వరపురం, బొల్లాపల్లి, ఇసుకదర్శి, అద్దంకి మండలంలోని గోవాడ, చిన కొత్తపల్లి, సాధునగర్, చక్రాయపాలెం, వెంపరాల, సింగరకొండపాలెంలో రహదారి, నీటివసతి ఉన్న సారవంతమైన భూముల్లో బొప్పాయి సాగు చేస్తున్నారు. 2022–23లో నాలుగు మండలాల్లో 160 ఎకరాల్లో సాగు కాగా.. 2023–24లో 260 ఎకరాల్లో 2024–25లో 860 ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది.

తైవాన్ రెడ్‌లేడీ 786 రకం

వైరస్, తెగుళ్ల తట్టుకుని పండు నాణ్యతతో కోసిన తదుపరి 10 రోజులపాటు నిల్వవుండే తైవాన్ రెడ్ లేడీ రకం సాగు చేసేదుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ప్రాంతం నుంచి మొక్కలను తెచ్చి ఇక్కడ భూమిలో నాటుతున్నారు. డ్రిప్ ఇరిగేషన్‌తోపాటు మల్చింగ్ విధానంలో మొక్కలు నాటడం వల్ల కలుపు మొక్కలను, రసం పీల్చే పురుగులను నివారించుకోగలుగుతున్నారు. ప్రస్తుతం తోటలు పూత,



కాయదశలో బొప్పాయి

పిందె దశలో ఉన్నాయి. అంతర్‌సేద్యం, నీటి తడులు, సేంద్రియ ఎరువులు, సూక్ష్మపోషకాలు మొక్కలకు అందిస్తున్నాయని కాయలు నాణ్యతతో మంచి దిగుబడులనిస్తాయని చెప్పారు.

ఎకరా సాగుకు రూ. 70 వేలు

గత ఏడాది కిలో రూ. 10 నుంచి 12 పలికిందని, ఈ ఏడాది 12 నుంచి రూ. 15 పలుకుతోందని రైతులు వివరించారు. ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయని చెప్పారు. సొంత పొలం రైతులకు ఎకరా సాగుకు రూ. 70 వేల నుంచి 80 వేలు.. కౌలు రైతులకు రూ. 1లక్ష పైగా ఖర్చు అవుతోంది. 2 సంవత్సరాల పాటు ఎకరాకు రూ. 2 లక్షల పైగా నికర ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

హెక్టారుకు రూ. 34497 రాయితీ:



బొప్పాయి సాగు చేసిన రైతులకు హెక్టారుకు రూ. 18497 సబ్సిడీ అందిస్తున్నాం. ఇది కౌలు రైతులకు సీసీఆర్‌ఈ కార్డుతో అందజేస్తాం. మల్చింగ్ విధానంలో సాగుచేసిన రైతులకు హెక్టారుకు అదనంగా మరో రూ. 16 వేలు చెల్లిస్తాం.

– బి. హనుమత్‌నాయక్, ఉద్యానశాఖ అధికారి

కౌలుకు తీసుకుని సాగు చేశా



ఈ ఏడాది 4.21 ఎకరాలు కౌలుకు తీసుకొని బొప్పాయి సాగు చేశాను. గతంలో మిర్చి సాగు చేసేవాడ్ని తెగుళ్ల ఉధృతి, కూలీలు దొరక్క నష్టాలు వచ్చాయి. ఇప్పుడు మల్చింగ్ విధానం పాటిస్తున్నా.

– మానం నారాయణరావు,ఉప్పుమాగులూరు

బొప్పాయి సాగు బాగానే ఉంది:



ఖర్చు తక్కువతో బొప్పాయి సాగు దిగుబడులు రెండేళ్లుగా బాగానే ఉన్నాయి. వ్యాపారులే తోటల వద్దకు వచ్చి కొనుగోళ్లసొమ్ము చెల్లిస్తుండటంతో దళారుల బెడద లేదు.

– బండి కోటిరెడ్డి, పాత మాగులూరు



చీరాల: దీపావళి సందర్భంగా నరకాసురుడి దిష్టిబొమ్మ దహనానికి సిద్ధంగా..



మేదరమెట్లలో దీపావళి బాణసంచా వెలుగులు

వెలుగుల దీపావళి

చీరాల అర్బన్: దీప కాంతుల మేళవింపు దీపావళి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. బాణసంచా సామాగ్రి అమ్మకాలు జోరుగా జరిగాయి. చీరాలలో మహాత్మా గాంధీ హౌసింగ్ కాలనీలో నరకాసుర వధ నిర్వహించారు.



చినగంజాం: బాణసంచాల దుకాణాలను నిర్వహిస్తున్న వ్యాపారులు

యద్దనపూడి: ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాణసంచా మిరిమిట్లతో గ్రామాల్లో వెలుగులు విరజిమ్మాయి.

కారంచేడు: భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు.

వేటపాలెం: కుబేరస్వామి, వైభవలక్ష్మి నోములు నోచుకొన్నారు. ఇళ్లను రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించుకొన్నారు.



యద్దనపూడిలో బాణసంచా కాలుస్తున్న చిన్నారులు

మేదరమెట్ల: మేదరమెట్లలోని శ్రీనివాస కల్యాణ మండపంలో దీపావళి మందుల విక్రయాలను నిర్వహించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మందుల ధరలు ఎక్కువగానే ఉన్నట్లు ప్రజలు తెలిపారు.

చినగంజాం: దీపావళి పండుగను మండలంలోని ప్రజలు గురువారం అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ శీలం రమేష్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

ఘనంగా గార్మి పండగ



మార్టూరులో ప్రత్యేకంగా అలంకరించిన మహబూబ్ సుభాని చెట్టు



జెండాను అలంకరించి ఊరేగింపు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

మార్టూరు: స్థానిక కొణి దెన రోడ్డులో గల హజరత్ కరిముల్లా షా వలి దర్గాలో శుక్రవారం రాత్రి గార్మి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన మహబూబ్ సుభాని చెట్టు ఎదుట దర్గా ముజువార్ షేక్ సుభాని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సమక్షంలో గంధం.. జెండాను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. దర్గా కమిటీ నిర్వాహకులు పఠాన్ పెద్ద కరిముల్లా, అజిత్, కారుచోల నూర్ అహ్మద్, పఠాన్ ఇస్మాయిల్ స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పర్చూరు(చినగంజాం): పూలతో తయారు చేసి అందంగా అలంకరించిన మహబూబ్ సుభాని జెండాను ప్రధాన కూడళ్ళు, బొమ్మల సెంటర్ మీదుగా ఊరేగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లా భక్తుడు మహబూబ్ సుభాని పుట్టిన రోజు పురస్కరించుకొని పండుగను నిర్వహిస్తారని మత పెద్దలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

జాతీయ రహదారి పనుల పరిశీలన

పర్చూరు(చినగంజాం): వాడరేవు , పిడుగురాళ్ళ జాతీయరహదారి పనులను బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పరిశీలించారు. శుక్రవారం పర్చూరు మండలంలో జరుగుతున్న జాతీయ రహదారి పనుల గురించి, భూ సేకరణ జరిగిన ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక తహసీల్దార్ బ్రహ్మయ్య, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ రహదారి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఇతర అధికారులు



ఇంకొల్లు: విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో..



కారంచేడు: పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

అమరజీవికి ఘన నివాళి

చీరాల అర్బన్: 'అమరజీవి' పొట్టి శ్రీరాములు స్ఫూర్తి మరువలేనిదని పలువురు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కామధేను కాంప్లెక్సు వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, పార్టీ నాయకులు కామధేను కాంప్లెక్సు వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేశారు. అలానే మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, టీటీఎంఏ అధ్యక్షుడు, సభ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేశారు. కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



అద్దంకి: పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు



చీరాల: పూలమాలలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

ఇంకొల్లు (చినగంజాం): ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం పిడవర్తి పేరిరెడ్డి నివాళులర్పించారు.

కారంచేడు: కారంచేడు, స్వర్ణ, దగ్గుబాడు మొయిన్, ఆదిపూడి మొయిన్, యర్రంవారిపాలెం, తిమిడెదపాడు, కుంకలమర్రు మొయిన్, సీసీ ప్రాథమిక పాఠశాల పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు. పావులూరి శ్రీనివాసరావు, రావి పద్మావతి, శోభాదేవి, భవనం శ్రీనివాసరెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం: ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రమైన చినగంజాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



వేటపాలెం: పొట్టి శ్రీరాములు విగ్రహాని పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అమరా శ్రీనివాసరావు, తోట నరేంద్ర కుమార్, కందేపి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం , పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

వేటపాలెం: పట్టభద్రుల సంఘం, వసవీ క్లబ్స్, వనతా వైష్ణవి క్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ప్రత్తి వెంకట సుబ్బారావు, నున్నా శివప్రసాద్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యాదాత బండ్ల బాపయ్య శెట్టి

వేటపాలెం: స్వాతంత్ర్యం రాక పూర్వమే వేటపాలెంలో విద్యా సంస్థ నెలకోల్పి ఎందరికో విద్య నందించిన విద్యాదాత బండ్ల బాపయ్య శెట్టి అని వలివేటి మురళీకృష్ణ కొనియాడారు. స్థానిక బండ్ల బాయ్య విద్యా సంస్థల్లో విద్యాసంస్థల వ్యవస్థాపకులు బాపయ్య శెట్టి 96 వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. బండ్ల శరత్‌బాబు, ప్రిన్సిపాల్ పి. బాసుబ్రహ్మణ్యం బండ్ల బాపయ్య శెట్టి కుటుంబ సభ్యులు, విద్యాసంస్థల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన్నించు మహాత్మా!



కారంచేడులో బోసిపోతున్న అమరజీవి విగ్రహం

కారంచేడు: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకి అవమానం జరిగింది. మండల కేంద్రమైన కారంచేడు పెద బజారు సెంటలో ఏర్పాటు చేసిన అమరజీవి విగ్రహాన్ని ఎవరూ పట్టించుకోలేదు. రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తిని మరిచిపోవడం చర్చనీయాంశంగా మారింది.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

చీరాల రూరల్: న్యాయవాదులపై పోలీసులు ప్రదర్శిస్తున్న తీరు దారుణంగా ఉంటుందని వారు ఖండించారు. శుక్రవారం చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. రమేష్‌బాబు, కొటిక ఉదయ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయం ప్రారంభం

పర్చూరు (చినగంజాం): పర్చూరులో శనివారం ఉదయం 10 గంటలకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందని బాపట్ల జిల్లా అధ్యక్షుడు లక్కిపోగు సుమన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నందం నరసింహరావు, ఏపీ అధ్యక్షుడు జెర్రిపోతుల నానాజీ తదితరులు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా బాపట్ల జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షునిగా లక్కిపోగు సుమన్ నియమించారు. అధ్యక్షుడుగా ఎంపికయిన ఆయన తొలిసారిగా పర్చూరులో జరిగే కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరు కానున్నారు.

పోతవరంలో నేత్రదానం

ఇంకొల్లు (చినగంజాం): పోతవరం గ్రామానికి చెందిన కంకిపాటి నవనీతమ్మ(88) శుక్రవారం మరణించడంతో ఆమె నేత్రాలను బంధువులు దానం చేశారు. ఇంకొల్లు అవయవదాన కమిటీ సభ్యులు అడిగిన వెంటనే ఆమె కుమారులు గౌరిశంకరరావు, పాండు రంగారావు, కోడళ్ళు అరుణకుమారి, దుర్గాభవానీలు అంగీకారంతో సేకరించారు.

ఘనంగా యూత్ కమ్యూనిటీ క్రిస్మస్ కాంపిటేషన్స్

చీరాల రూరల్: స్థానిక పేరాల్లోని సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ బ్రాంచ్ చర్చి పేరాల చర్చిలో గురువారం రాత్రి 35వ యూత్ కమ్యూనిటీ క్రిస్మస్ కాంపిటేషన్స్ ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చి పాస్టర్ రెవరెండ్ పిల్లి దేవదాసు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఇస్తర్ల బాబురావు, బ్రదర్ యడం రవిశంకర్, పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

పదివేల అరటి పండ్లతో పూజ

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామికి శుక్రవారం అమావాస్య సందర్భంగా పదివేల అరటి పండ్లతో పూజ నిర్వహించారు. దేవస్థాన సహాయకమిషనర్ యం.

ప్రైవేట్ పాఠశాలల తనిఖీ

పర్చూరు(చినగంజాం): పర్చూరు ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు స్థానిక ప్రవేట్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం పర్చూరులోని శారదా హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల, శాతవాహన హైస్కూల్‌ను సందర్శించి తనిఖీ చేశారు.